AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.11/2021/SP/TS** **Date: 15-02-2021**

# శ్రీ సత్యసాయి ప్రగతి పథం – తెలంగాణ రాష్ట్రం

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

శ్రీ సత్యసాయి సెంటర్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ ( SSSCHV), ప్రశాంతి నిలయం ద్వారా ప్రగతిపథం కార్యక్రమం మొదట రాష్ట్ర అధ్యక్షులకు, అటు పిమ్మట జిల్లా అధ్యక్షులకు ప్రశాంతి నిలయంలో నిర్వహించడం, చాలా మంది రాష్ట్ర బాధ్యులు, జిల్లా అధ్యక్షులు హాజరవడం తెలిసినదే. ఈ కార్యక్రమం చాలా ఉపయుక్తమైనదని అందరూ అభియప్రాయము వెలిబుచ్చడమే కాక, దీనిని సమితి స్థాయి వారికి అందించాలని అభిలషించారు.

## సంక్షిప్తముగా ఈ కార్యక్రమం :

A. స్వామి ఆదేశాలను మనం ఏ రీతిగా అర్థం చేసుకోవాలి ?
B. భగవానుని ఆదేశాలను లోతుగా అవగాహన చేసుకుని ఆచరణలో పెట్టడానికి ఎలాంటి తర్ఫీదు కావాలి ?
C. వినయ భావం మనకు ఏ రీతి ఫలితాన్ని అందజేస్తుంది ?
D. సేవా కార్యక్రమములలో అంతర్లీనంగా ఉన్న ఆధ్యాత్మిక అభ్యాసాన్ని ఎలా గుర్తించాలి ?

మొదలగు అనేక అంశాల వివరణతో, కేవలమూ స్వామివారి దివ్యప్రవచన ఉదాహరణల ఆధారంగా, సభ్యుల పూర్తి ఇన్వాల్వ్మెంట్ తో నిర్వహించబడుతుంది.

స్వామివారి అనంత దయ వలన శ్రీ సత్యసాయి సెంటర్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ డైరెక్టర్ ప్రొఫెసర్. శ్రీ సుధీర్ భాస్కర్ గారు అంగీకరించి మన రాష్ట్రంలో దశల వారీగా నిర్వహించ బోతున్నారు.

*మొదటి విడత :*

**శనివారం, 27-02-2021**

**ఆదివారం, 28-02-2021**

**(ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు)**

*మాధ్యమం : ఆన్ లైన్ (గూగుల్ మీట్ లింక్ ఒకరోజు ముందు పంపబడుతుంది)*

పాల్గొనువారు : ఎంచుకొన్న 8 జిల్లాలలోని 8 సమితుల నుండి ఒక్కొక్క సమితికి 9 మంది చొప్పన అనగా 4 గురు స్త్రీలు, 5 గురు పురుషులు ( మొత్తం 72 మంది ). అంతకన్నా ఎక్కువ మంది ఆసక్తి చూపించిననూ అనుమతించవచ్చు. కానీ, నిశబ్దంగా పరిశీలకులుగా ఉండవలసి ఉంటుంది.

ఈ క్రింది జిల్లాల నుండి 27 తేదీన ఒక సమితి, 28 తేదీన ఒక సమితినీ, పాల్గొనే సభ్యులను జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయాలి.

జిల్లాలు: హైదరాబాద్, మహబూబ్ నగర్, ఖమ్మం, వరంగల్, కరీం నగర్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్.

**Time line :**

1) జిల్లా అధ్యక్షులతో శ్రీ సాంబమూర్తి గారు మాట్లాడి కార్యక్రమ ఔట్ లైన్ వివరించి, తదనుగుణంగా పాల్గొనే వారిని జిల్లా అధ్యక్షులు 18-02-2021 లోపు ఎంపిక చేస్తారు. ఎంపికలో, అవసరమైతే, శ్రీ సాంబమూర్తి గారు, లక్ష్మి గార్లు ( రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగ సమన్వయ కర్తలు, సహ సమన్వయ కర్తలు) జిల్లా అధ్యక్షులకు సహాయం చేస్తారు.
2) 19-02-2021 నాడు రెండు దివ్య ఉపన్యాసాలు, కార్యక్రమ వివరాలు పాల్గొనే వారికి శ్రీ సాంబమూర్తి గారు చేరవేస్తారు.

3) **21-02-2021** ఆదివారం నాడు, పాల్గొనే వారందరితో రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ ఎంచుకొన్న రెండు గంటలు ఆన్ లైన్ లో సమావేశమై **27, 28** తేదీలలో జరుగు కార్యక్రమానికి సమాయత్తం చేస్తారు. అనగా రాబోవు ఆదివారం కార్యక్రమ స్వరూప స్వభావాలు వివరించుట.

4) తదనంతరం సమితిలో **9** మంది గురువారం **25-02-2021** నాడు కానీ లేక వీలున్నప్పుడు సమావేశమై అందించిన స్వామి వారి దివ్య సందేశములను కలిసి అధ్యయనం చేసుకోవలెను. ముందస్తుగా పూర్తి చేయవలసిన కొన్ని ఫామ్ లను సమితి సభ్యులు చర్చించుకొని గురువారం **25-02-2021** నాడు పూర్తి చేయవలెను. శ్రీ సాంబమూర్తి గారి సహాయ సహకారములు ప్రతి సమితి/జిల్లా వారు తీసుకోవచ్చు.

5) **28-02-2021** నాడు సమావేశానికి

- రాష్ట్ర అధ్యక్షులు **over all incharge** గా మరియు శ్రీ సాంబమూర్తి గారు సహాయకులుగా వ్యవహరిస్తారు.
- శ్రీ శ్రీరంగనాథరాజు గారు మోడరేటర్ గా వ్యవహరిస్తారు.
- బోర్డ్ పైన వ్రాయవలసిన సమితుల **observations** శ్రీ రేగళ్ల అనిల్ కుమార్ గారు నోట్ చేస్తారు.
- శ్రీ హరినాథ్ రెడ్డి గారు, శ్రీ **M.L.N** స్వామి గారు గారు టెక్నికల్ ప్రెజెంటేషన్ చూస్తారు.
- మిగిలిన రిసోర్స్ పర్సన్స్ పరిశీలకులుగా ఉంటారు.

జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, పూర్తి లబ్ధి పొందాలని మనవి.

కాలానుగుణంగా అన్ని జిల్లాలోని అన్ని సమితుల లో ఈ కార్యక్రమం నిర్వహింపబడును.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్